విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

సోమవారం 04 । ఆగస్టు । 2025 8 పేజీలు

ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

5న జరిగే ధర్నాలను జయప్రదం చేయండి
సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపు

విశాలాంధ్ర - సామర్లకోట : విద్యుత్ చార్జీల నిలువు దోపిడీ ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లు రద్దు చేసే వరకు వివిధ ప్రజాసంఘాల ప్రజా వేదిక నాయకత్వంలో దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని అందులో భాగంగా ఈనెల ఐదున జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపు నిచ్చారు. ఆదివారం ఉదయం సామర్ల కోటలో బస్టాండ్ రైల్వే స్టేషన్ మెయిన్ రోడ్ మీదుగా ప్రజలను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. 5న జరిగే ధర్నాలను జయ ప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తొమ్మిదిసార్లు కరెంటు చార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై మోపిందని, ఆనాడు చంద్రబాబు నాయుడు ఇక నుండి ఈ బాధలు ఉండదని మేము అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమని తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికల హామీలు ఇచ్చి నేడు ఆ హామీని విస్మరిం చడం దారుణమన్నారు. స్మార్ట్ మీటర్లు పగలగొట్టండని లోకేష్ ఆనాడు పిలిపి చ్చారని నేడు అదే స్మార్ట్ మీటర్లు ఇంటిం టికి బిగిస్తున్నారని లోకేష్ ప్రజలను నమ్మకద్రోహం చేశారని మధు విమర్శిం చారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి పాలకులు పూనుకుంటు న్నారని, ఆదాని కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, ఇది మీటర్ మార్పు మాత్రమే కాదు విధానం మార్పు అని విద్యుత్ పంపిణీ ప్రైవేటుకరణకు కార్పొరేట్లకు కట్టబెట్టడానికి చేస్తున్న కుట్రలో భాగమని మధు పేర్కొ న్నారు. ఈ మీటర్ ఖర్చు సింగల్ ఫేస్‌కు 9000 త్రీ ఫ్లేస్‌కి 17,000 93 నెలల్లో వాయిద పద్ధతిలో జనం నుండే వసూలు చేస్తారని తర్వాత మళ్లీ మీటర్ మార్చుకో వాల్సింది మళ్లీ డబ్బు కట్టాల్సిందే గంట గంటకు రీడింగ్ తీస్తారని పగల కంటే రాత్రి వాడే కరెంటుకు అధిక బిల్లులు వేస్తారని వేసవికాలంలో ఎక్కువ రేట్లు వసూలు చేస్తారని, ఈ స్మార్ట్‌మీటర్లతో ప్రజలు పారిపోవాల్సిందేనని ఆయన తెలిపారు. అదాని స్మార్ట్ మీటర్లు ఆపే వరకు పెట్టిన మీటర్లు తొలగించే వరకు ట్రూ ఆఫ్ చార్జీలు

▶మిగతా 2లో

హమాలీలకు దక్కని భరోసా...

- శ్రమకు దక్కని ఫలితం
- చాలీచాలని ఆదాయంతో జీవనం
- పట్టించుకోని పాలకులు

విశాలాంధ్ర బ్యూరో- ఏలూరు: సివిల్ సప్లయ్ హమాలీలు బండ బరువులు మోస్తున్నా వారి కష్టానికి తగిన ప్రతి ఫలం దక్కడంలేదు. రేషన్ షాపులకు సంబంధించి ప్రభు త్వం పంపిణీ చేస్తున్న నిత్యావసర వస్తువులను దింపడం, ఎత్తడం చేస్తున్నారు. గోడౌన్లలో అన్ లోడింగ్ చేయడం, వాటిని తిరిగి వాహనాల్లోకి లోడ్ చేసి సంబంధిత చౌక డీలర్ల డిపోలలో దింపే పనులను వీరు చేస్తున్నారు. ఒళ్లు గుల్ల చేసుకుంటూ బరువులను మోస్తున్నా వీరి సంక్షే మాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తమ కష్టానికి తగిన ప్రతిఫలం ఉండడం లేదంటూ హామీలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో జిల్లాలోని 1100 మంది హమాలీలు వివిధ కేంద్ర, రాష్ట్రా లకు రాష్ట్రాలకు సంబంధించి పౌరసరఫరాల శాఖ స్టాక్ పాయింట్లలో పనిచేస్తున్నారు. వీరిలో కొంతమంది జిల్లా లోని చౌక డీలర్ల దుకాణాలకు నిత్యావసరాలను అందజే స్తున్నారు. హమాలీలుస్టాక్ పాయింట్లలో లోడింగ్, అన్ లోడింగ్ చేస్తూ నిత్యావసర వస్తువులను డీలర్లకు చేరుస్తు న్నారు. ఇంత పనిచేస్తున్నా వీరికిఇప్పటికీ ఈఎస్ ఐతో పాటు, జీవిత బీమా సౌకర్యం అందని ద్రాక్షలా మారింది.

సమస్యల నడుమ హమాలీలు

గతంలో చౌక డిపో దుకాణాల వద్ద నిత్యావసర వస్తువు లను అన్ లోడింగ్ చేసే సందర్భంలో డీలర్లు నేరుగా హమాలీ లకు అన్ లోడింగ్ చేసినందుకు నగదు చెల్లించేవారు. గత వైసిపి ప్రభుత్వంలో థర్డ్ పార్టీ ద్వారా బిల్లులను కార్మికుల ఖాతాలోని వేసే పద్ధతిని తెచ్చారు. కొన్ని నెలల తర్వాత ఆ పద్ధతిని ఆపి ఎవరైతే లారీ కాంట్రాక్టర్ ఉంటారు వారి ఖాతాలలో జమ చేయడం ప్రారంభించారు. ఈ విధానంతో కార్మికులకు నెలనెలా సక్రమంగా బిల్లు అందడం లేదు. గతంలో లాగా రేషన్ షాపుల వద్ద అన్ లోడింగ్ సమయంలో నేరుగా డీలర్లే అన్ లోడింగ్ చార్జీలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హమాలీలు కోరుతున్నారు. ఆన్ లైన్ రూట్ మ్యాపింగ్ అని చెప్పి షాపులు మార్చడం వలన షాపులు తగ్గి హమాలీలకు వేతనాలు తగ్గాయి. ఇలా చాలీచాలని వేతనాలతో హమాలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల లకు 25 కిలోల బియ్యం బస్తాలను పెట్టడంతో లోడింగ్, అన్ లోడింగ్ హమాలీలకు ఇబ్బందిగా మారింది. గతం లో డీలర్ల వద్దనే మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన బియ్యాన్ని దింపేవారు. పాఠశాలలకు వెళ్లాలంటే ఇరుకు ప్రాంతాలుగా ఉండడంతో దారి లేక లారీలు చాలా దూరంలో నిలుపుతున్నారు. దీంతో హమాలీలు చాలా దూరం నుంచి బియ్యం బస్తాలను మూసుకొని పాఠశాలల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. దీనికి తోడు పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఉదయం గం.9 నుండి సాయంత్రం గం.4 లోపు అన్న లోడింగ్‌కు రావాలని చెప్పడం కూడా హమాలీలకు ఇబ్బందిగా మారింది.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి
ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు

కష్టపడి పని చేస్తున్న హమాలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐటీయూసీ

2

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలి

ఏఐటీయూసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకటరామారావు డిమాండ్

విశాలాంధ్ర-ఏలూరు: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జనరల్ బాడీ సమావేశం నూజివీడు అమర భవన్‌లో జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని. వెంకట రామారావు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించే విషయం లో కూటమి ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం వహించడం బాధాకరం. ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలు ఏడాది గడుస్తున్న కార్మికులు గురించి చర్చలు, కమి టీలు పేరుమీద కాలయాపన చేస్తుంది. ఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన గౌరవ సుప్రీం కోర్టు తీర్పుని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న తీర్పుని నిర్లక్ష్యపెట్టడం, తద్వారా చాలీ చాలని జీతలతో కుటుంబాలు గడవడం చాలా భారంగా ఉంది, మునిసిపల్ కార్మికులు శ్రమదోపిడికి గురువుతున్నారని పండగ సెలవులు లేకపోవడం, 8గంటలకు పైబడి పనిచేపించుకోవడం, స్కిల్డ్ వర్కర్స్ వేతనాలు ఒక కార్పొరేషన్, మున్సిపాలిటీలో ఇవ్వడం మరొక కార్పొరేషన్, మున్సి పాలిటీ లో ఇవ్వక పోవడం రాష్ట్రంలో సుమారు 30 సంవత్సరాలునుండి విధులు నిర్వహిస్తున్న సీనియర్టీని గుర్తించక పోవడం ప్రభుత్వం వైఫల్యంగా భావిస్తూ దీనిని ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తుంది. మునిసిపల్ కార్మికుల్లో పర్మినెంట్ ఉద్యోగ, కార్మికులకు బకాయి ఉన్న డీఎలు, హెచ్‌ఆర్‌ఏలు,

▶మిగతా 2లో

ఆటో కార్మికులకు అండగా ఉంటా

- మీ సంక్షేమం మా బాధ్యత- ప్రభుత్వ పథకాలు అమలు చేస్తాం
- అతి వేగం వద్దు..ప్రాణాలే ముద్దు
- ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బీమా పొందాలి
- నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలి
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

విశాలాంధ్ర-అమలాపురం : శ్రమను ఆయుధంగా చేసుకొని జీవనా ధారం సాగిస్తున్న ఆటో కార్మికులకు ప్రభుత్వ పరంగా అండగా ఉండి ఆదుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆటో కార్మికులకు హామీ ఇచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు అధ్యక్షతన జరిగిన ఆంధ్ర ఆటోవాలా సదస్సులో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు. ఆటో కార్మికుల కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తూచా తప్ప కుండా అమలు చేస్తామన్నారు. ఆటోవాలాలు తమ శ్రమ శక్తిని ఆయు ధంగా మార్చుకొని తమ కుటుంబాల కోసం కష్టపడుతున్నారని, వారి పక్షాన కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మోటార్ వాహన చట్ట ప్రకారం నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని సూచించారు. కార్మికులకు ఏకష్టం వచ్చినా ఆదుకునేందుకు తాను ఎప్పుడూ ముందు వరుసలో ఉంటానని ఈ సందర్భంగాహామీ ఇచ్చారు. మమ్మల్ని నమ్ముకుని ఎదురు చూస్తున్నా కుటుంబాల

▶మిగతా 2లో

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం

విశాలాంధ్ర- ఏలూరు: ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను నేడు సోమవారం మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలి పారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో నేటి ఉద యం గం.10నుంచి యధావిధిగా పీజీఆర్‌ఎస్ కార్యక్రమం నిర్వహించబ డుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించిందన్నారు. ప్రజలు తమ ఫిర్యాదు లను సమీప మండల, డివిజనల్, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చ న్నారు. ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https:// meekosam. ap. gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకో వాలంటే, 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయాను కూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

విధానాన్ని తొలగించే వరకు అదనపు బిల్లులు తగ్గించే వరకు ఈ దశల వారి పోరాటం చేస్తామని, ఆగస్టు 5న విద్యుత్ ప్రభుత్వ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలతో సంతకాలతో వినతి పత్రాలతో ప్రజలు తరలి రావాలని మధు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే బోడకొండ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ సత్య నారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ మండగల రమణ, అర్జున్‌రావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు, కౌన్సిలర్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు దక్కని భరోసా...

జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతినెల 5వ తేదీ కల్లా వేతనాలు చెల్లించాలన్నారు. సరుకు లోడింగ్,అన్ లోడింగ్ విషయంలో హమాలీలపై పని ఒత్తిడి తగ్గించాలన్నారు.8 గంటల పని విధానాన్ని అమలు చేయాల న్నారు. మృతి చెందిన హమాలి కార్మికుల కుటుంబాలకు రావా ల్సిన నష్టపరిహారం,బిల్లులు తక్షణం చెల్లించాలన్నారు. హమాలి కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్ అమలు చేసి ఆదుకోవాలన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలి

చెల్లించాలని అలాగే సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ లు ఇవ్వాలని మరియు అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికుల్లో హెల్త్ అలావెన్స్ తీసివేసి జీతం లో కలిపి జీతం పెంచినట్లు చూపించడం అలాగే ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచుతాము అని కమిటీ లేసి కాలయాపన చేయడం ఇది అంత చూస్తుంటే ఉద్దేశపూర్వకంగానే కాల యాపన చేస్తూ కార్మికులను మీ కూటమి ప్రభుత్వం కూడా మోసం చేస్తుందనిపిస్తుంది ఒక ప్రక్క అవుట్ సోర్సింగ్ కార్మికు లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసివేయడం అలాగే చనిపోయిన, రిటైర్డ్ అయినా కార్మికుల్లో కుటుంబ సభ్యులకు ఉద్యోగ భద్రత చూపించకపోవడం, వారికి ఎక్సగ్రాషియో, గ్రాట్యూటీ ఇంకా చాలా మున్సిపాలిటీ, కార్పొరేషన్ లో డబ్బులు ఇవ్వక పోవడం, ఈపీఎఫ్ సమస్యలు పట్టించుకుపోవడం చాలా బాధాకరం అలాగే గతం లో మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హెల్త్ అలావెన్స్ కొనసాగించాలని, డాక్టర్ అక్రాయిడ్ నివేదిక ప్రకారం మినిమమ్ వేతనాలు రూ.32వేలు ప్రతి అవుట్ సోర్సింగ్ కార్మికులకు చెల్లించాలని కోరుకుంటు... ప్రభుత్వం ఇప్పటికైనా మునిసిపల్ కార్మికులుసమస్యలు పై స్పందించి న్యాయమైన సమస్యలు ఎటువంటి షరతులు లేకుండా పరిష్కరిం చి సత్వరమే జీవో లు విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సి లర్ ఐ సత్య ప్రకాష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చాట్ల. పుల్లారావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోన పాముల విగ్నేష్, భజన్ శ్రీ శ్రీనివాసరావు, నూజివీడు మున్సిపల్ యూనియన్ కార్మికులు ముత్యాల విజయ్, పులిపాక. శ్రీనివాసరావు, అల్లం కనకదుర్గ, నాగమణి, మోచర్ల జయరావు, పల్లెపం రాంబాబు, ఉన్నోడు ఎలక్షన్, ఉప్పులూరి చక్రధరరావు, నల్లపు జోజి బాబు, ఉప్పు నూరి రాము, ఉన్నార తుపాకుల లక్ష్మి, మేడూరి రంగారావు, రాచూరి కన్నయ్య, ఆకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - పెదపూడి : ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాం అంటూ 1987-1990లో అనపర్తి జిబిఆర్ కళాశాలలో డిగ్రీ చదువుకున్న పూర్వపు విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఆదివారం స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని కాకినాడలో హోటల్ సీజన్స్ 5 రెస్టారెంట్లో పూర్వపు విద్యార్థి నల్లమిల్లి రామ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వరుసగా మూడోసారి ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో చదువుకున్న రోజులు, గత స్మృతులను గుర్తు చేసుకు న్నారు. అనంతరం నిర్విరామంగా మూడేళ్ళుగా స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నల్లమిల్లి రామ గోపాల్ రెడ్డిని స్నేహితులంతా ఘనంగా సత్కరించి, అభినందించారు.

(మొదటి పేజీ తరువాయి)

ఆటో కార్మికులకు అండగా ఉంటా

కోసం ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ క్షేమంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత బీమా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ఆటో యూనియన్ సంఘాల నాయకులు కొన్ని ప్రతిపాదనలు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. ఆగస్టు 15 నుంచి ప్రభుత్వం మహిళ లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పించనున్న నేపథ్యంలో తమ ఉపాధికి భంగం వాటిల్లుతుందని, తమకు వృత్తి ఉపాధి రక్షణ కల్పించాలని కోరారు. ఆటో రంగంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 20 లక్షల మంది జీవనోపాధి పొందుతున్నారని ఆ కుటుంబాలకు బతుకు భరోసా కల్పించాలని కోరారు. అలాగే పేదరికంలో ఉన్న కుటుంబాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి4 ద్వారా దత్తత తీసుకొని ఆర్థికంగా భరోసా ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ బస్సు సర్వీసులకు ఆటోలను అనుసంధానం చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ ఆటోలను ఎలక్ట్రికల్ ఆటోలుగా మార్చుకొని డీజిల్ ఆటోలను పరిశ్రమలు ఆయా కార్పొరేషన్ ద్వారా తీసుకుని కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి జిల్లాకు ఒక కోపరేటివ్ స్టోర్‌ను ఏర్పాటు చేసి ఆటోల విడిభాగాలు తక్కువ ధరకు లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. సమస్యలపై తక్షణం స్పందించిన మంత్రి సుభాష్ సమస్యలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆటో కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులు మంత్రి సుభాష్‌ను ఘనంగా సత్కరించారు.

ఉచిత వైద్య శిబిరం ఘన విజయం

విశాలాంధ్ర-ఆత్రేయపురం : మండల కేంద్రంలో ఆత్రేయపురం గ్రామంలోనీ శనివారం నిర్వహిం చిన ఉచిత వైద్య శిబిరం ప్రజల నుండి విశేష స్పందన పొందింది. అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ శ్రీకర మల్టీ స్పెషాలిటీ & రోబోటిక్స్ హాస్పిటల్, రాజమహేంద్రవరం సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డా పివి చంద్రకాంత్ వర్మ (మెదడు, వెన్నుపూస వ్యాధుల నిపుణులు), డా జి రోహిత్ కుమార్ (ఆర్థోపెడిక్ సర్జన్), డా హర్ష కుమార్ (జనరల్ మెడిసిన్) తమ వైద్య సేవలు అందించారు. వారి పర్యవేక్షణలో సుమారు 150 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో ఈసీజీ, బిపి, షుగర్ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. శిబిరంలో పాల్గొన్న 140 మందికి ఉచితంగా అవసరమైన మందులు అందజేశారు. తాము ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం దొరుకు తు oదని అభిప్రా యపడ్డారు. ఆరోగ్యం పై అవగాహన పెంపొందించేలా దోహదపడిందని చాలామంది లబ్ధిదారులు తెలిపారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు బి ఎన్ సాగర్ పిలుపు నిచ్చారు. విద్యుత్ బిల్లుల పెంపు స్మార్ట్ మీటర్ల బిగింపు తదితర సమస్యలపై వామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు బి ఎన్ సాగర్, నాయకులు జి వెంకట్రావు, అనుమోలు మురళి, మడకం కుమారి, సీపీఐ ఎంఎల్ జనశక్తి నాయకులు కారం భాస్కర్, కొండా రాములు స్మార్ట్ మీటర్ల వల్ల వచ్చే నష్టాలను వివరిస్తూ భవిష్య త్తులో విద్యుత్ సంస్థను క్రమక్రమంగా ఎలా ప్రైవేటీకరణ చేస్తారో వివరిస్తూ ఆది వారం సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ఈనెల ఐదవ తేదీన జరిగే సబ్ స్టేషన్ల ముట్టడి కార్యక్రమానికి మండలంలోని ప్రజలందరూ హాజరై విద్యుత్ ప్రైవేటీకర ణకు వ్యతిరేకంగా జరుగుతున్న కార్యక్ర మంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ మీటర్లు ఉండగా తిరిగి స్మార్ట్ మీటర్లు బిగిస్తానని మీ ఇండ్లకు గాని మీ దుకాణాల వద్దకు గాని ఎవరైనా వస్తే కచ్చితంగా వ్యతిరేకించమని వారు వినని పక్షంలో ఆ మీటర్లను బద్దలు కొట్టమని ఆయన ప్రజలకు విన్నవించారు.

బీసీ సంక్షేమ హాస్టల్స్ తనిఖీ

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సంచాలకులు డి.చంద్రశేఖరరాజు

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరులో బీసీ సంక్షేమ హాస్టల్సును ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సంచాల కులు డి.చంద్రశేఖరరాజు తనిఖీ చేశారు. ఏలూరులో వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు బీసీ బాలికల వసతి గృహము నెం.1,2, కళా శాల వసతి గృహం 1,2,లను ఆయన తనిఖీ చేశారు. విద్యా ర్థుల భోజనాలు, రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం క్లీన్&గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరి వెంట జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఆర్.వీ. నాగరాణి, సహాయ బీసీ సంక్షేమ అధికారి టి.వెంకటే శ్వర్లు వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలకు అఖిల్

విశాలాంధ్ర-గణపవరం: పశ్చిమ గోదావరి జిల్లా అథ్లెటిక్స్ జిల్లా స్థాయి జట్టు ఎంపికలు ఆది వారం తణుకు చిట్టూరి ఇంద్ర య్య డిగ్రీ కళాశాలలో నిర్వహిం చినట్లు హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పద్మావతి తెలిపారు. గణ పవరం మండలం సరిపల్లి గ్రామానికి చెందిన ఎం అఖిల్ శ్రీ వర్మ, రాంబాబు త్రివేణిల కుమారుడు ఎం అఖిల్ శ్రీ వర్మ ఏలూ రులో ఏఎస్ఆర్ స్టేడియంలో చదువుతున్నాడు. పశ్చిమ గోదా వరి జిల్లా స్థాయి రన్నింగ్ పోటీలలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్లు ఆమె తెలిపారు. జిల్లా స్థాయి లో ప్రథమ స్థానం సాధించడానికి ప్రాక్టీస్ ఇచ్చిన పద్మావతి పిడిని అఖిల్ శ్రీ వర్మ తల్లి దండ్రులు అభినందించారు. బాపట్ల జిల్లా చీరాలలో జరిగే అన్ని పోటీలకు హాజరవుతాడని తెలిపారు.

నలుగురు వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర-టి నరసాపురం: బేరన్ పొగాకు బేళ్ళు చోరీకి పాల్ప డిన నలుగురు వ్యక్తులను అరెస్ట చేసినట్లు ఎస్ ఐ ఎం జయ బాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కృష్ణా పురం గ్రామా నికి చెందిన భూక్య భాస్కరరావు కు చెందిన 14 పొగాకు బేళ్ళు చోరీపై కేసు నమోదు చేసి దర్యాప్తులో టెక్నికల్ ఎవిడెన్స్ ద్వారా నలుగురు ముద్దాయిలను గుర్తించి దొంగిలిం చిన పొగాకు బేల్స్, అందుకోసం వాడిన అశోక్ లేలాండ్ వాహనంను సీజ్ చేసి ముద్దా యిలని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపినట్లు తెలిపారు.

క్రీడల్లో దేశం ప్రథమ స్థానంలో ఉండాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రతినిధి ఏలూరు: దేశాన్ని క్రీడల్లో నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్ళాల న్నదే దేశ ప్రధాని నరేంద్రమోదీ ఉన్నత ఆశయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు ఇండోర్ స్టేడియంలోని వెయిట్ లిఫ్టింగ్ ట్రైనింగ్ సెంటర్ హాల్లో ఆదివారం ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ జిల్లాస్థాయి పోటీలను అట్టహాసంగా నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పటిష్టవంతమైన నాయ కత్వంతో, మంచి ఉన్నత ఆలోచనతో భారత్ విజయపరంపరను కొనసాగిస్తోం దన్నారు.అన్నిరంగాల్లో యువత జయకేతనం ఎగురవేసి, దేశఖ్యాతిని మరింత ఇనుమడింప చేయాలన్నదే ప్రధాని నరేంద్రమోదీ ఆలోచన అని చెప్పారు. దీనిలో భాగంగానే యువత క్రీడల్లో రాణించాలనే సదాలోచనతోనే అనేక పోటీలను నిర్వహిస్తు న్నారన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించిన వారు దేశస్థాయిలో కూడా గెలుపొంది, జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని ఆయన ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బడేటి వెంకట్రామయ్య, ఏపి వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి టి. దీన్బాబు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనరిక్ మందుల పై ఇకనైనా పర్యవేక్షణ ఉంటుందా?

విశాలాంధ్ర కథనంపై ప్రజల్లో చర్చ...

విశాలాంధ్ర-లింగపాలెం: జనరిక్ మందుల విక్రయాలపై విశాలాంధ్రలో ప్రచురించిన కథనం ప్రజల్లో చర్చనీయాంశం అయ్యింది. జనరిక్ ఔషధాల దుకాణాలలో ఎటువంటి మందులు విక్రయిస్తున్నారు అనే విషయాలపై ప్రజలకు సరైన క్లారిటీ లేదు. జనరిక్ కాని దుకాణాల్లో కూడా జనరిక్ మందులు అమ్ముతూ అధిక ధరలు తీసుకుంటున్నారనే విమర్శలు కొంతకాలం నుంచి ఉన్నాయి. వీటిపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో దుకాణదారులు ఇష్టరాజ్యంగా వ్యవహ రిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వివిధ వ్యాధులతో బాధపడుతున్న రోగులు తప్పనిసరిగా ఔషధాలు వినియోగించడంతో వీటికి డిమాండు అధికంగా ఉంది. దాదాపు 60 శాతం మంది మందులు వినియోగించడం జరుగుతుంది. జనరిక్ పేరిట ఔషధాలు విక్రయిస్తున్నప్పటికీ వీటిలో ఎంతవరకు నాణ్యత ప్రమాణాలు ఉన్నాయో అర్థం కాకుండా ఉందని పలువురు వాపోతున్నారు. జనరల్ మందుల దుకాణాలలో జనరిక్ బోర్డులు పెట్టి విక్రయాలు చేస్తున్నారు. దీంతో ఏమందులు వినియోగదారులకు ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పలు మందుల దుకాణాలలో వినియోగదారులు మోసాలు బారిన పడుతున్నారు. జనరిక్ మందుల విక్రయాలపై విశాలాంధ్రలో వచ్చిన కథనంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు సరైన రీతులో స్పందించి వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి

విశాలాంధ్ర - నరసాపురం: కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి నిరంతరం కృషి చేస్తుందని శాసనమండలి మాజీ చైర్మన్, రాష్ట్ర మైనారిటీ అఫైర్స్ అడ్వైజర్ ఎం ఏ షరీఫ్ అన్నారు. ఆదివారం నరసాపురం పట్టణం 28వ వార్డులో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజుతో కలసి పాల్గొని మాట్లాడారు. ఇంటింటా తిరిగి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, ఉల్లంపర్తి సత్యన్నారాయణ, జట్ల నాగేశ్వర రావు, తిరుమాని హేమంత్, దేశెట్టి సత్యన్నారాయణ, దొంగ పద్మారావు, వెలగన రామకృష్ణ,నాగిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - భీమవరం : స.హ. చట్టం-2005 ద్విదశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తణుకు నోడల్ రిసోర్స్ సెంటర్లో నిర్వహించిన పోటీల్లో ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభు త్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్విజ్ విభాగంలో రెండవ స్థానం కైవసం చేసు కున్నారు. పోటీల్లో గెలుపొందిన డి.అశ్విని, డి.సాయి, తేజస్విని, టి.ప్రశాంత కుమారిలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూనప్రసూన, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.అరవింద స్వామి, ఎస్.లక్ష్మి కాంతం, ఉమా మహే శ్వరీ, సత్యనారాయణ, ఎల్.నరసింహ రావు, అధ్యాపకులు అభినందించారు.

అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ నిఘా

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి కోసం పోలీస్ శాఖ ద్వారా డ్రోన్‌తో ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయనున్నట్టు ఎస్ఐ. చంద్రశేఖర్ తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవ రణలో డ్రోన్‌ను పైకి వదిలి పట్టణాన్ని పరిశీలించారు. మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టిన డ్రోన్ నిఘాతో వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈయన వెంట సిబ్బంది ఉన్నారు.

స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేయాలి

వామపక్షాల సంతకాల సేకరణ

విశాలాంధ్ర-కుక్కునూరు : స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ కుక్కునూరు మండలంలో వామపక్షాలు చేస్తున్న ఆందోళనలు రోజు రోజుకు ఉధృతమవుతున్నాయి. చీరవల్లి గ్రామంలో వామపక్షాలు స్మార్ట్ మీటర్ల బాదుడుపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్మార్ట్ మీటర్లతో ప్రజలపై ప్రభుత్వం మోపే భారాన్ని నాయకులు వివరిస్తూ ప్రజల నుంచి సంతకాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శికొన్నె లక్ష్మయ్య, సీపీఎం ఏలూరు జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్ర రావు మాట్లాడారు. స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించి వేల్లో విద్యుత్ బిల్లు భారం మోపి వినియోగ దారులను ప్రభుత్వం గుల్ల చేస్తుందని ఆరోపించారు. స్మార్ట్ మీటర్లతో ప్రజలను రోడ్డున పడేసేదుస్థితికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకొని పాలన సాగిస్తుందిని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల వ్యవస్థని రద్దు చేయకపోతే ప్రభుత్వంపై ప్రజలే యుద్ధం చేస్తారన్నారు. కార్యక్రమంలో యర్నం సాయికిరణ్, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలను ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : గత రెండు రోజులుగా పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు పై వస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తున్నట్లు జీలుగుమిల్లి మండల జనసేన పార్టీ అధ్య క్షులు పసుపులేటి రాము తెలి పారు. ఆదివారం జీలుగుమిల్లి లో ఆయన నివాసం వద్ద విలే కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇద్దరు ముఖ్య నాయకులు మధ్య ఎమ్మెల్యే బాలరాజు గురి ంచి ఫోన్ సంభాషణ జరపటం హేయమైన చర్యగా భావిస్తున్నా మన్నారు. నియోజకవర్గంలోని ఎమ్మెల్యే బాలరాజు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ఆయనపై ఇలా దుష్ప్రచారం చేయడం తగదని అన్నారు. జనసేన ముఖ్య నాయకులు ఈ విషయంపై అన్ని సరిచేసుకుంటామన్నారు. కూటమి అధిష్టానాలు ఈ దృశప్రచారంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జీలుగుమిల్లి జనసేన టౌన్ అధ్యక్షులు కోల మధు, జనసేన నాయకులు పాశోజి దుర్గాప్రసాద్, కొట్టే శాంతి కుమార్, మురారి బాలాజీ పల్లెల తులసి పాల్గొన్నారు.

ప్రముఖ సాహితీవేత్త బంధా సంతాప సభ

విశాలాంధ్ర - ఏలూరు : ప్రముఖ సాహితీవేత్త, వ్యాఖ్యాత, రసన సాహితీ సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి వి.బంధా సం తాప సభను సాహిత్య మండలి, గరికిపాటి ఆర్ట్స్,హేలాపూరి కళా పరిషత్, జిల్లా రచయితల సంఘం మొదలుగు సాహిత్య,కళా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సంతాప సభకు అధ్యక్షత వహించిన డా. లంకా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సహృదయత కలిగిన గొప్ప స్నేహ శీలి మంచి సాహితీవేత్త,ప్రజాస్వామిక వాది బందా అని,కళల పైన,సంగీతం పైన జ్యూట్ మిల్లు సాంకేతికత పైన సాధికారికంగా రచన చేయగలిగిన అసాధారణ ప్రతిభావంతుడు అని ఆయన రచనల్లో మురళీ మాధురి, రవి వర్మ, సర్ ఆర్థర్ కాటన్ మొదలైన గ్రంథాలు శిఖరాయమానమైనవి అని అన్నారు. గరికిపాటి కాళిదాసు మాట్లాడుతూ ప్రవచన కారుడు గరికపాటి నరసింహారావు ద్విశత అవధానం కార్యక్రమంను బందా నేతృత్వంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. లేళ్ళ వెంకటేశ్వరావు మాట్లాడుతూ పారిశ్రామిక శిక్షణా సంస్థకు ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ,సాహిత్య కళా కార్యక్రమాలకు సభా సంచాలనం నిర్వహించి వ్యాఖ్యానంకు గొప్ప గుర్తింపును తీసుకొచ్చిన సాహితీవేత్త బందా అని అన్నారు. ఈ కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత మహమ్మద్ ఖాజావలి, నాగాస్త్ర,పుల్లాభొట్ల పురుషోత్తం, సత్యవాణి,పి.ఆంజనేయులు, సూర్య ప్రకాష్ మొదలగువారు ప్రసంగించారు.

ఎండాకాలం కాదిది... వర్షాకాలమే...

విశాలాంధ్ర-ఏలూరు: ఎండ, ఉక్కపోతతో నగర ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. సాధారణంగా ఆగస్టు నెలలో (శ్రావణం, భాద్రపద మాసాలలో) ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతుంటాయి. కానీ ప్రస్తుతం వేసవిని మరిపించే విధంగా ఎండ తీవ్రత, వేడి గాలులు ఉన్నాయి. వేసవిలో అత్యంత ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే రోహిణి కార్తెను మించిన విధంగా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మధ్యాహ్నం 12 గంటలు దాటకముందే రోడ్లన్నీ నిర్మా నుష్యమవుతున్నాయి. రోడ్లన్నీ ఖాళీగా దర్శనమిస్తూ కర్ఫ్యూ వాతావరణాన్ని తలపింప చేస్తున్నాయి. విద్యుత్ కోతలు దీనికి తోడవడంతో ప్రజలు విలవిలలా డుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలందరూ ఇళ్ళకే పరిమితం అయిపోతున్నారు. తప్పని పరిస్థి తుల్లో బయటకు వచ్చే ప్రజలు గొడుగులు, స్కార్ఫులు, టవల్స్ ఉపయోగించుకుని తిరుగుతున్నారు.

నన్స్ అరెస్టును నిరసిస్తూ ధర్నా

విశాలాంధ్ర -భీమవరం: ఛత్తీష్ గడ్ రాష్ట్రంలో ఇద్దరు కేథలిక్ నన్స్ పై మత మార్పిడి పేరుతో దాడి చేసి అరెస్టు చేసి సెంట్రల్ జైలో పెట్టడాన్ని నిరసిస్తూ భీమవరంలో ఐక్య క్రైస్తవ సంఘాలు, దళిత సంఘాల ఆద్వర్యంలో ఆదివారం ప్రకాశం చౌక్ సెంటర్లో శాంతియుత నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక రాష్ట్ర అద్యక్షుడు గంటా సుందర కుమార్ మాట్లాడుతూ క్రైస్తవ నన్స్ శాంతి, సేవకు ప్రతిరూపమని, ఆపదలో ఉన్నవారికి సాయం చేసేవారని గుర్తు చేశారు. నన్స్ లెప్రసి రోగులకు, వికలాంగులకు నిరంతరం సేవలు అందిస్తున్నారని భారత రత్న మధర్ తెరిస్సా ఆశలకు అనుగుణంగా సేవలందించే నన్స్ పై దాడి చేయడమే కాకుండ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ధర్మాలో రాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు గంటా రాజకుమర్, వి.సుజ్ఞాన రాజు, పిల్ల డైమండ్ రాజు, గొల్లా రాజకుమార్, కొండేటి లాజర్, పట్టెం శుభాకర్, కర్రా కల్యాణ్, బందెల సతిష్, సాదె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ఏలూరు : స్థానిక ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మున్సిపల్ కొన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవ శుభ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి గొంతిన రామకృష్ణ మాట్లాడుతూ ఉన్నమట్ల కాంతి జయ కుమార్ ఇదే స్కూల్లో ఉన్నత ప్రమాణాలతో విద్యను అభ్యసించి ఇదే స్కూల్లో ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఈ సంవ త్సరం నుండి ప్రధాన ఉపాధ్యాయులుగా పదోన్నత పొంది అందరికీ ఆదర్శ ప్రాయం నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సం ఘం కార్యదర్శి ఎం డి హుస్సేన్ మాట్లాడుతూ ఈరోజు స్నేహానికి ప్రతికగా జిల్లా నలుమూలల నుండి స్కూలు ఆవరణనికి విచ్చేసిన ఆత్మీయ స్నేహితులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో వి.కాంతి జయ కుమార్ మాట్లాడుతూ ఇదేవిధంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి.కాంతి జయకుమార్,మేతర అజయ్ బాబు,నీలం సాయి గోపాల్, ఎం.డి హుస్సేన్, గొంతిన రామకృష్ణ, కె.రాజేష్ మిత్రబృందం పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌గా ఎంపికైన గ్రామీణ యువకుడు

విశాలాంధ్ర - పాలకోడేరు : మండలంలోని గొల్లలకోడేరు గ్రామ పంచాయతీ పరిధిలోని తుమ్మలగుంట పాలెంకు చెందిన కాలా నాగేంద్ర శుక్రవారం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో 200కి గాను 132 మార్కులు సాధించి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన ఇతడు 10వ తరుగతిలో పాఠశాల ప్రథమ స్థానం సాధించి, ఆపై పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివి ఎస్సై జాబ్ లక్ష్యంగా సాధన ప్రారంభించిన ఇతను తృటిలో ఎస్సై జాబ్ చేజారిపోయింది.తండ్రి ఆరోగ్యం బాగోలేకపోయిన, పట్టు వదలకుండా సాధన కొనసాగించి ఉద్యోగం సాధించాడు.దీంతో గ్రామస్తులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు. యువతలో పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనడానికి నిలువెత్తు నిదర్శనం అని పలువురు కొనియాడారు.

సెప్టెంబర్ 10న బధిర పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - భీమవరం : శ్రీవెంకటేశ్వర బధిర పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకలను పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బధిరుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు చెరుకువాడ రంగసాయి, అధ్యక్షులు సి. హెచ్.తాతారావు తెలిపారు. ఆదివారం వెంకట్రామ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో వేడుకల బ్రోచర్ ను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్త బధిర అసోసియేషన్ల ఆహ్వాన మేరకు ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని, 1985 సంవత్సరంలో ఈ పాఠశాల తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో డిఎన్నార్ పాలకవర్గం సహకారం సౌజన్యంతో ప్రారంభించారని, అపూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న డిఎన్నార్ రామకృష్ణ సభ భవనంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 8, 18వ తేదీ, సెప్టెంబర్ 3న వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామని, నేటి వరకు ఉన్న గురువులను సత్కరిస్తామని తెలిపారు. పూర్వ విద్యార్థులందరూ తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గొట్టుముక్కల శ్రీనివాస్ రాజు, వి.రాము, ఆర్.ఉమా మహేష్ పాల్గొన్నారు.

ఏఎంసీని పరిశీలించిన ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు

విశాలాంధ్ర - పాలకోడేరు : పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను ఉండి శాసనసభ్యులు, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. రైతులకు ఎంతో ఉపయోగకరమైన మార్కెట్ యార్డు నిరుపయోగంగా ఉండటంతో దానిని ఏ విధంగా అభివృద్ధి కి తీసుకురావాలో స్థానిక నాయకులు నివేదిక తయారుచేసి తనకు అందజేయన్నారు. అనంతరం గ్రామంలో అసంపూర్తిగా నిలిచిన డ్వాక్రా భవనాన్ని పరిశీలించి నెల రోజుల్లోనే దాతల సహకారంతో దానిని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. శృంగవృక్షం పెద్ద పేటలోకి వెళ్లే డ్రైనేజీ ఆక్రమణకు గురి కావడంతో స్థానిక పంచాయతీ అధికారులను సోమవారం తన కార్యాలయానికి వచ్చి దానికి సంబంధించిన ప్రక్షాళన గురించి నివేదిక తయారు చేయాలన్నారు. అంతే కాకుండా ప్రధాన రహదారిలో ఉన్న డ్రైనేజీలన్నీ ఆక్రమణకు గురైనట్టు పరిశీలించి వెంటనే వాటిని ప్రక్షాళన చేసి దిశగా చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట నాయకులు కొత్తపల్లి నాగరాజు, కలిదిండి కృష్ణంరాజు, జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ పుస్తక పంపిణీ డిపో నుండి ఉభయ గోదావరి జిల్లాలలోని అన్ని మండలాలకు పుస్తకాలను పంపిణీ ఆదివారం ప్రారంభించారు. మొత్తం 48 మండలాలకు 12,03,428 లక్షల పుస్తకాలను పంపిణీ చేయనున్నారు. మండల కేంద్రాలకు, ఏపీఎస్ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపో బస్సుల ద్వారా పంపిణీ చేస్తున్నారు. ప్రతిరోజు బస్సుకి మూడు మండలాలు చొప్పున మండల కేంద్రాలకు చేరవేస్తారు. పుస్తక పంపిణీ కార్యక్రమంలో గవర్న మెంట్ బుక్స్ మేనేజర్ పి. వి.సుధాకర్, ఏపీఎస్ఆర్టీసీ సూపర్వైజర్ డి.విజయ కుమార్, హమాలీలు, ఆర్టీసీ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

భూమిని అసైన్డ్ దారునికి అప్పగించాలి

బీకేఎంయూ డిమాండ్

విశాలాంధ్ర - ద్వారకాతిరుమల : ద్వారకా తిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూమి ఎకరం 34 సెంట్లును భూస్వామి ఆక్రమించుకొని అసైన్డ్ భూమి యజమానిని భూమిలోకి రాకుండా భూస్వామి అడ్డుకుంటున్నాడని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయు) జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాల యేసు ఆరోపించారు. ఆది వారం బీకేఎంయూ నాయకత్వంలో అసైన్డ్ భూమి యజమాని కొప్పుల వెంకటే శ్వరావు తనయుడు కొప్పుల రామకృష్ణకు భూమిని స్వాధీనం చేసుకుని అప్పగించారు. అసైన్డ్ భూమిని ఆక్రమించుకున్న భూస్వామి అసలు భూమి పట్టా వున్న యజమానిని భూమిలోకి రాకుండా అడ్డుకుంటూ, పోలీస్ కేసులు పెడుతూ ఇబ్బందికి గురి చేస్తున్నారని బాలయేసు విమర్శించారు. తిమ్మాపురం గ్రామంలో సర్వే నెంబరు 7/2 లో ఉన్న అసైన్డ్ పట్టా ఎకరం 34 సెంట్లు భూమిని రెవెన్యూ అధికారులు తక్షణమే కొప్పుల రామకృష్ణకు స్వాధీనం చేయాలని బాల యేసు డిమాండ్ చేశారు.భూమిని ఆక్రమించుకున్న భూస్వామి వద్ద ఎటువంటి పత్రాలు భూమికి సం బంధించినవి లేకపోయినా పోలీ సుల అండతో అసైన్డ్ భూమి యజమానిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా భూస్వామి తాను ఆక్రమించుకున్న భూమిని అసైన్డ్‌దారునికి అప్పగించాలని బాలయేసు కోరారు. ఆదివారం కొప్పుల రామకృష్ణకు అండగా భూమిలోకి బీకేఎంయూ ద్వారకాతిరుమల మం డల నాయకులు యడ్లపల్లి రమేష్, పెండ్లి భూషణం, నల్లంటి గంగరాజు, ఏపూరి రాములు, యడ్ల పల్లి సుబ్బారావు, కొత్తపల్లి నాగరాజు, నల్లంటి దేవ మాత, యడ్లపల్లి లక్ష్మి, జాలాది సుబ్బారావు, ఏపూరి లింగారావు, ఏపూరి ప్రసాద్ వెళ్లారు.

స్మార్ట్ మీటర్ల పేరుతో దోపిడీ

విశాలాంధ్ర - ఏలూరు : స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వాలు కోరుకుంటున్నాయని, అదాని కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది విద్యుత్ వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి స్మార్ట్ మీటర్లు బిగించడం రెండు కోట్ల మంది విద్యుత్ వినియోగదారుల మెడకు ఉరితాడు బిగించడమేనని సిపిఐ కామవరపుకోట మండల కన్వీనర్ టీవీఎస్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లు పోవాలి పాత మీటర్లే కావాలి అంటూ కామవరపుకోట శివారు పాతూరు లో సిపిఐ శ్రేణులతో విస్తృత ప్రచారం నిర్వహించారు. విద్యుత్ వినియోగదారుల ఇంటింటికి తిరిగి స్మార్ట్ మీటర్ల వల్ల ఎదురయ్యే ప్రమాదాల్ని వినియో గదారులకు అవగాహన కల్పిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా టీవీఎస్ రాజు మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు పాత మీటర్లు మార్చి కొత్త మీటర్లు పెడుతున్నాం తప్ప దానివల్ల వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని కాకమ్మ కబుర్లు చెబుతున్న విద్యుత్ సిబ్బంది స్మార్ట్ మీటర్లు బిగించ డానికి వస్తే వారిని తరిమి కొట్టి స్మార్ట్ మీటర్లను బద్దలు కొట్టాలని వినియోగదారులకు పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉండగా నాటి జగన్ రెడ్డి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెడతామంటే చంద్రబాబు నాయుడు, లోకేష్ తో సహా కూటమి పెద్దలు స్మార్ట్ మీటర్లు బద్దలు కొట్టం డని, స్మార్ట్ మీటర్లు పెట్టడానికి వచ్చే వారిని తరిమి కొట్టండని అని పిలుపునిచ్చి , వినియోగదారులపై విద్యుత్ ఛార్జీలు పెంచి భారం మోపమని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారం మోపుతున్న కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాలకు స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ వినియోగదారులంతా ఐక్యమై కూటమి ప్రభుత్వాన్ని కూలదోయటం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు కంకిపాటి బుచ్చిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుమ్మడి లక్ష్మీనారాయణ, మేరీ చంద్రమ్మ, కంకిపాటి రజిని, తదితరులు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

విశాలాంధ్ర - కలిదిండి: సృష్టిలో కుల మతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండేది స్నేహితులేనని సర్పంచి మసిముక్కుల మారుతి ప్రసన్న అన్నారు. ఆది వారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద స్నేహితుల దినోత్సవ సందర్భంగా కలిదిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1992-93 లో 10వ తరగతి పూర్వపు విద్యార్థులు కలిసి స్నేహితుల దినోత్సవం సందర్భంగా సంతోషంగా కేక్ కట్ చేసిన స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్ననాటి నుంచి కలిసి మెలిసి తిరిగి ఏ సమస్య వచ్చినా ముందుగా స్నేహితులకు తెలిపి తన మనసులో ఉన్న బాధను చెప్పుకుంటారని తెలిపారు. స్నేహానికి అంత విలువనిచ్చే స్నేహితుల దినోత్సవం రోజున మంచి సేవా కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పంచాయతీలో పనిచేసే పదిమంది పారిశుద్ధ్య కార్మికులకు కుటుంబానికి 25 కేజీల బియ్యం, గుడ్లు, నిత్యవసరసరుకులను అందజేశారు. స్నేహితుల దినోత్సవం రోజు ఇలాంటి సేవాకార్యక్రమాలు చేయటం సంతోషంగా ఉందని స్నేహితులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పాము. వీర వెంకట రవికుమార్, మోటుపల్లి. సోమేశ్వరావు, గోదావరి. సుబ్రహ్మణ్యం, ఒడిగిన. దుర్గాప్రసాద్, లలితా ప్రసాద్, జీవరత్నం, రాంబాబు, జాఫర్ అహ్మద్, రాజిగుప్త తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు-దిగమర్రు ఎన్ హెచ్ -165 ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్



విశాలాంధ్ర - భీమవరం : నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంతో కీలకమైన ఆకివీడు-దిగమర్రు ఎన్ హెచ్ -165 ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరమే ప్రాజెక్ట్ పనులను ప్రారంభిస్తామని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మంగళగిరిలో కీలక ప్రకటన చేశారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అభ్యర్థన మేరకు రూ. 2,500 కోట్ల అంచనా వ్యయంతో 45 కిలోమీటర్ల పొడవైన గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మంగళగిరిలో జరిగిన సభలో ప్రకటించడం పట్ల కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తన కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత 10 నెలలుగా ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు తాను చేసిన కృషి ఫలిం చిందని, నర్సాపురం పార్ల మెంట్ నియోజకవర్గానికి కీలకమైన ఆకివీడు-దిగమర్రు ఎన్‌హెచ్ -165కు అనుమతులు సాధించేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని పలు దఫాలుగా కలిసి ఈ ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను తెలియజేయడంతోపాటు జాతీయ స్థాయిలో డీజీ, నేషనల్ హైవే అథారిటీ ఉన్నతాధికారులను కలిసి ప్రాజెక్ట్ టెక్నికల్ సమస్యలను పరిష్కరించి, తిరిగి సర్వే చేయించడం, అలైన్‌మెంట్‌ను ఖరారు చేయించడం జరిగిందన్నారు. తన అభ్యర్థన మేరకు ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ ప్రాజెక్ట్ పనులు ఈ సంవత్సరమే ప్రారంభిస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడం నర్సాపురం పార్లమెంట్ ప్రజలకు ఎంతో ఆనందాన్ని ఇచ్చే విషయం అన్నారు. అత్యాధునికమైన, సురక్షితమైన జాతీయ రహదారిని త్వరలో నర్సాపురం పార్లమెంట్ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాను అని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంతో డెల్టా ప్రాంతంలో రవాణా వ్యవస్థ మెరుగుపడి, ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు లభిస్తాయని, భీమవరం పట్టణానికి ట్రాఫిక్ సమస్య కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సానుకూలంగా స్పందించి అనుమతి ఇచ్చి సహకరించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి, కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంధాలయానికి కంప్యూటర్ బహుకరణ

విశాలాంధ్ర - తాళ్లపూడి : యువత, మహిళలు, నిరుద్యోగులు విద్యార్థులు ఉపయోగించుకోవడానికి తాళ్లపూడి శాఖ గ్రంథాలయానికి బెంగళూరుకు చెందిన శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్, శిక్షణ ఫౌండేషన్ వారు రెండు కంప్యూటర్లు, ఒక స్మార్ట్ టీవీ, ఒక స్మార్ట్ ఫోన్ గ్రంథాలయ అధికారి ఏ నరేష్‌కు జిల్లా మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ ద్వారా వీటిని అందజేశారు. డిజిటల్ లైబ్రరీ ప్రోత్సహించేందుకు శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్ శిక్షణ ఫౌండేషన్ ముందుగా కర్ణాటకలో 5000 గ్రామ పంచాయతీల్లో ఇదే విధంగా కంప్యూటర్లు స్మార్ట్ టీవీలు స్మార్ట్‌ఫోన్లు ఇంటర్నెట్ సౌకర్యాన్ని సమకూర్చామని తెలిపారు. అదే విధంగా తాళ్లపూడి శాఖ గ్రంథాలయాన్ని ఎంపిక చేశామన్నారు. త్వరలో శిక్షణ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ డెల్ కంపెనీ సౌజన్యంతో స్థానిక గ్రంథాలయంకి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి అందరికీ అందు బాటు లో తెస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి పోలీస్ స్టేషన్ రైటర్ గా పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కె. ముదయ్, ఈ యొక్క కంప్యూటర్లను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి షటిల్ పోటీలకు సాకేత్

విశాలాంధ్ర - తాళ్లపూడి : అండర్ 14 షటిల్ బ్యాడ్మింటన్ జాతీయ స్థాయి పోటీలకు తాళ్లపూడి మండలం తాళ్ల పూడికి చెందిన సుంకర సాకేత్ సాస్తా ఎంపికైనట్లు జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ కోచ్ నాగుల కొండ వీర భద్రరావు వెల్లడించారు. కాగా సికింద్రాబాద్‌లో ఐ.సి.ఎస్.సి స్కూల్ గేమ్స్ అండర్ 14 కి ఇటీవల జరిగిన ఆంధ్ర తెలంగాణా రీజనల్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో సాకేత్ రన్నర్ గా నిలిచాడు. ఈ నేపథ్యం లోనే సెప్టెంబర్ 24, 25 తేదీలు లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విషయాన్ని కోచ్ వీరభద్రం వెల్లడించారు. ఎంపికైన బాలుడు సాకేత్ కూడా షటిల్ బ్యాడ్మింటన్ ప్రముఖుల్లో ఒకరైన సుంకర గంగరాజు కుమారుడు. ఈ సందర్భంగా గంగరాజు, సాకేత్ లను పలువురు అభినందించారు.

బీసీలందరూ కలిసికట్టుగా ఉండాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : బీసీలు అందరూ కలిసికట్టుగా ఉండాలని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఒమ్మి గంగ రాజు అన్నారు. ఈ జిల్లా కార్యవర్గ సమావేశం మండలంలోని బవురువాకలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం లీగల్ సెల్ నియోజవర్గ కన్వీనర్ కిలపర్తి శ్రీనివాసరావు మామిడి తోటలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వర్క్ ప్రెసిడెంట్‌గా నియమితులైన ఒమ్మి గంగరాజును, జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన బర్ల వెంకటరమణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బొద్దు శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలు అందరూ కలిసికట్టుగా ఉండి రాజ్యాధికారమే లక్ష్యంగా సంఘటితంగా పనిచెయ్యాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చి అప్పలరాజు, యడ్ల వీరాస్వామి, కట్టమూరి కొండబాబు, ధర్మాలకోట తాతబ్బాయి, గొనగాల వెంకటరమణ, పెండ్యాల శివ శంకర్, శెట్టి వెంకన్నబాబు, బర్ల గోవింద్, అవ్వ ఆదినారాయణ, కే లక్ష్మీనారాయణ, రాజబాబు,కోటేశ్వరరావు, సర్వేశ్వరరావు, మందపాటి లోవరాజు పాల్గొన్నారు.

ఎఎంసి నూతన పాలకవర్గ సభ్యులకు సత్కారం



విశాలాంధ్ర - కడియం : రాజమహేంద్రవరం మార్కెట్ యార్డ్‌లో, ఎఎంసి నూతన పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. అధ్యక్షులుగా మార్ని వాసు దేవ్, ఉపాధ్యక్షులు గా బోడపాటి గోపాలకృష్ణ (గోపి) ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా వారిని కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప ఆధ్వర్యంలో, పాలక వర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కొండేపూడి నాగు, సెక్రటరీ తడాల నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ గాజుల రత్తయ్య, జాయింట్ ట్రెజరీ పిల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు అడ్డగర్ల రమేష్, మల్లు శివన్నారాయణ, క్రొవ్విడి వాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : రాజమండ్రి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తానని, నేచురల్ ఫార్మింగ్ పై విద్యార్థులు, రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కమిటీకి కొత్తగా ఎన్నికైన మార్ని వాసు దేవ్ అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో ఆదివారం రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వాసుదేవ్ మాట్లాడుతూ, నేడు రైతులు ఆర్థికంగా వెనుకపడ్డారని, వారందరికీ తాను అండగా ఉంటానన్నారు. వ్యవసాయ మార్కెట్ మరమ్మతులకి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వంలో మార్కెట్ యార్డు డంపింగ్ యార్డుగా అధ్వన్న స్థితిలో తయారైందని, ఇక నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా వినియోగదారులకు, రైతులకు లబ్ది చేకూరే విధంగా తాను కృషి చేస్తానన్నారు. భవిష్యత్ లో ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని అక్కడ ఆర్గానిక్ వ్యవసాయం చేసి, రైతులందరికీ ఆర్గానిక్ వ్యవసాయానికి తగిన ప్రోత్సాహ సహకారాలందిస్తానన్నారు. తనకీ పదవి రావడానికి మద్దతిచ్చిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపాచు. అంతకు ముందు మార్ని వాసుదేవ్ కూటమి నేతలు, కార్యకర్తల సమక్షంలో సభాధ్యక్షుడు , రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి పాలక వర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అనపర్తి శాసన సభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఈనాడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని , రైతు కళ్ళల్లో ఆనందం చూడాలనే ఉద్దేశ్యంతోనే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేశారన్నారు. 1971 సంవత్సరం నుంచి రాజమండ్రి మార్కెట్ కమిటీ ప్రాధాన్యాన్ని సంతరించుకుందని, గత ప్రభుత్వంలో రైతులు తమ పంటను ఇస్తే, తొమ్మిది నెల లకు గాని వారి సొమ్ము చెల్లిం చేవారు కాదని, కానీ నేడు కూటమి ప్రభుత్వం హయాంలో కేవలం 24 గంటల వ్యవధి లోనే రైతులకు తమ సొమ్ము చెల్లిస్తున్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ, 2019-2024 సంవత్సరాల కాలంలో ఆంధ్ర ప్రదేశ్ కుక్కలు చించిన విస్తరిలా ఉండేదని, రాష్ట్ర అభివృద్ధి కుంటు పడిం దన్నారు. కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వం రైతులను దగా చేసిందన్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటే శ్వరరావు మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వం రైతు లను మోసం చేసిందని, 12 కోట్ల రూపాయలు మార్కెట్ యార్డులో నిల్వ ఉంచితే అదంతా జగన్ ఖాతాలోకి వెళ్ళిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ టిడిపి అధ్యక్షుడు ప్రసాద్,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, జనసేన నాయ కుడు వి. నారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిన జాహ్నవి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ ప్రసంగించారు. రాజానగరం ఎమ్మెల్యే బలరామ కృష్ణ, మాజీ ఎంఎల్‌సీ ఆదిరెడ్డి అప్పారావు పాల్గొన్నారు.

మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - రాజ మండ్రి సిటీ : ఘట్టమనేని మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా కృష్ణ మహేష్ సేవా సమితి కొత్తకొండ తనూజ్ నిర్వహణ లో స్థానిక సంహిత కళాశాల సమావేశ మందిరం లో 100 మంది ఫ్యాన్స్ సభ్యులు మెగా రక్తదాన శిబిరం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో వృద్ధ మహిళలకు చీరలు,భోజన వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనేత జక్కంపూడి గణేష్ వ్యవహరించగా, చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధి కొత్తపేట రాజా, తగరం సోములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లా డుతూ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించి వృద్ధులకు మహిళలకు చీరలు పంపిణీ చేసిన తనూజ్‌ను అభినందించారు. తనూజ్ మాట్లాడుతూ కృష్ణ మహేష్ సేవాసమితి తరఫున 14 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, , రాబో యే రోజుల్లో ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప, నరేష్, ధోని, మణికంఠ, మహేష్, కుమార్, లక్ష్మీనారాయణ, పి.ఆర్ తదితరులు పాల్గొన్నారు.

స్మశానంలో దొంగలు పడ్డారు

విశాలాంధ్ర - కడియం : మండలంలోని కడియపు లంక గ్రామంలో దొంగలు పేట్రేగిపోతున్నారు. నర్సరీ ప్రాంతమైన కడియ పులంక ప్రాంతంలో మొక్కలు, విద్యుత్ మోటార్లు దొంగతనాలు తరచూ జరుగుతున్నాయి. వీటికి సంబంధించి నర్సరీ ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదులు అందించిన సందర్భాలు ఉన్నాయి. గ్రామం లోని పలు ప్రధాన కూడళ్ళలో సీసీ కెమెరాలు ఇప్పటికే ఏర్పాటు చేశా రు. అలాగే ప్రధాన నర్సరీల్లో కూడా సీసీ కెమెరాల నిఘా పెట్టారు. అయినా దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయని పలు వురు స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే అంతర్రాష్ట్ర పూల మార్కె ట్‌కు వచ్చే రైతులు, కొనుగోల్లదారుల ద్విచక్ర వాహనాలకు కనీస రక్షణ కరువైందని, వాహనాలు చోరీకి గురవుతున్నాయని పలువురు తెలియజేస్తున్నారు. మార్కెట్‌లోని షాపుల్లో కూడా పూలు దొంగత నాలు జరుగుతున్నా యని, మార్కెట్ పరపతి, రైతుల గౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని పోలీ సుల వరకు సమస్యను తీసుకువెళ్లడం లేదని కొందరు షాపుల యజ మానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా దొంగలు కొత్త దారులు వెతుకుతూ, మేము దోపిడీలు చేస్తూనే ఉంటామంటూ సంకేతాలు అందిస్తున్నారు. తాజాగా శనివారం రాత్రి కడియపులంక స్మశాన వాటికలో మృతదేహాలను దహనపరిచే బీడు స్ట్రెచర్ ను దొంగలించుకుపోయారు.

విద్యార్థి దశ ఎంతో కీలకం

- కష్టపడి కాకుండా ముక్కువతో విద్యనభ్యసించాలి
- బిడ్డల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు సహకరించాలి
- గాదాల ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సురేష్

విశాలాంధ్ర - రాజానగరం : జీవితంలో ఎదిగేందుకు, ఉన్నత శిఖరాలు అధి రోహించేందుకు విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని గాదాల ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు ఆసపు సురేష్ కుమార్ అన్నారు. రాజానగరం నియోజక వర్గంలోని గాదాల గ్రామంలోని ఎంపీపీ యూపీ స్కూల్ నందు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహి స్తున్నారు. అయితే ప్రస్తుత సమాజంలో విద్యార్థి దశలో చోటుచేసుకుంటున్న వివిధ సంఘటన లపై చలించిపోయిన ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ తన వ్యధను విశాలాంధ్రతో ఆదివారం పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే ఆటపాటలతో పాటు పుస్తకపఠనా శక్తిని పెంచాలన్నారు.సమయం ఎంతో విలువైందని, సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకో వాలన్నారు. అయితే బాల్యంలో అమ్మ వడిలో నుండి అన్ని తానై నేర్పే బడిలో అడు గుపెట్టిన విద్యార్థులకు మంచి, చెడులను, నిన్నటికి, రేపటికి గల తేడాలను వివరిస్తూ విద్యార్థుల బాల్యంలో చేసే చిన్న చిన్న అల్లర్లను స్వాగతిస్తూ వారి భవిష్యత్తుకు మంచి పునాదులు వేసి ఉన్నత పాఠశాలకు పంపిస్తున్నట్లు చెప్పారు.బాల్యం దశ నుండి మధ్య దశకు వచ్చే సరికి, చిన్నారుల శరీర,మానసిక స్థితిగతుల్లో వచ్చే మార్పులతో అనేక మంది విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనవుతూ, గాడి తప్పుతున్నారన్నారు. అలాగే కళాశాలలో అడుగుపెడుతూనే తామె హీరోల వలె భావించి చెడు వ్యసనాలకు బానిసలు అవుతూ వారి భవిష్యత్తు పై ఎటువంటి లక్ష్యం లేకుండా జీవిస్తుంటే,వారి మధ్యలోనే వుంటున్న మరికొంత మంది విద్యార్థులు క్రమశిక్షణతో విద్యా భ్యాసం పూర్తి చేసుకొని జీవితంలో ఐఏఎస్, ఐపీ ఎస్, లాంటి ఉన్నత పదవుల్లో చేరి అందరికీ ఆద ర్శంగా నిలుస్తున్నారు. విద్యార్థులకు పాఠాలు బోధించే ఉపాధ్యాయులకు ప్రతి ఒక్క విద్యార్థి సమానమేనన్నారు. విద్యార్థులు వారి జీవితంలో ఎంత ఉన్నతి స్థాయికి చేరుకున్నప్పటికీ తరగతి గదుల్లో రోజంతా నిలపడి విద్యార్థులకు మంచి చెడులను, పాఠాలను బోధించే ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థులు అభ్యుదయాన్ని చూసి లోలోపలే గర్వంగా ఆనందిస్తూ తరగతి గదులకు అంకితమవుతారన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకారం చాలన్నారు.

నాడు క్రమశిక్షణ, నేడు క్రమశిక్షణారాహిత్యం

నాడు తాము చదువుకొనే రోజుల్లో గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణతో విద్యాభ్యాసం పూర్తి చేస్తే నేడు మాత్రం అనేక మంది విద్యార్థులు క్రమశిక్షణారాహిత్యం నడుచుకుంటూ వారి జీవితాన్ని వ్యర్థం చేసుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు బోధించే ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు, సామాజికవేత్తలు, విద్యా వంతులు విద్యార్థుల ఆలోచన మార్పులు తీసుకు రావడంతో పాటు శరీర సంబంధాలు,దేశాభివృద్ధికి తోడ్పాటు అందించే అంశాలు, సమయాన్ని వృధా కాకుండా భవిష్యత్తు బంగారుమయం చేసేందుకు అవసరమైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పర్యావరణ పరిరక్షణకు మహిళలు నడుము బిగించాలి

లయన్స్ పాస్ట్ గవర్నర్ డా బాదం బాలకృష్ణ

విశాలాంధ్ర - కాకినాడ : రాజమండ్రి లైన్స్ మల్టిపుల్ ట్రైనింగ్ సెంటర్‌కు సఖి లైన్స్ క్లబ్ ట్రెజరర్ మంగా కాశీ అన్నపూర్ణ 30000 విరాళం. కాకినాడ శ్రీరామ్ నగర్‌లోని అంబేద్కర్ కమ్యూనిటీహాల్లో లయన్స్ క్లబ్ సఖి ఆధ్వర్యంలో ఎన్విరాన్మెంటల్ కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ సఖీ అడ్మిన్ నూలు నాగలక్ష్మి అధ్యక్షతహించగా పాస్ట్ గవర్నర్ డా బాదం బాల కృష్ణ ముఖ్య అతిధిగాను రీజనల్ చైర్పన్ దేవత పుత్రరావు విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. బాలకృష్ణ మాట్లాడుతూ మార్కెట్‌కు ఇతర అవసరాలకు తప్పనిసరిగా క్లాత్ బ్యాగ్స్ వినియోగించాలని పిలుపునిచ్చారు. అనంతరం అతిధులు చేతుల మీదుగా అన్నపూర్ణ స్పాన్సర్ చేసిన క్లాత్ బ్యాగ్‌ను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేశారు. అదేవిదంగా సఖి క్లబ్ ట్రెజరర్ మంగా కాశీ అన్నపూర్ణ రాజమండ్రిలో నిర్మిస్తున్న లైన్స్ మల్టిపుల్ ట్రైనింగ్ సెంటరు 30 వేల రూపాయల విరాళం చెక్కును డా బాలకృష్ణకు అందించారు. ఈ సందర్భంగా చక్కటి కార్యక్రమం నిర్వహించిన సఖి లైన్స్ క్లబ్ సభ్యురాలను బాలకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ సభ్యులు జిఎంటి పద్మతులసీ, డిసి రత్నమాల, క్లబ్ ప్రెసిడెంట్ సునీత, సెక్రటరీ సావిత్రి, ట్రెజరర్ రమణమ్మ, పద్మ, బాదం కుసుమ పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్సిటీలో స్నేహితుల దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని ప్రాణస్నేహితులు ఎస్టేట్ మేనేజర్ మేడపాటి భాస్కర చంద్రారెడ్డి, జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత ఆదిత్య యూనివర్సిటీ ప్రెస్ రిలేషన్ ఆఫీసర్ తోటకూర గంగాధర్ మొక్కలు నాటి ఆదర్శంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర చంద్రారెడ్డి మాట్లాడుతూ అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్నేహం అనేది ఒక అనిర్వచనీయమైన భావన అని, కన్న తల్లిదండ్రుల వద్ద కూడా చెప్పలేని భావాలను, బాధలను స్నేహితుల వద్ద మాత్రమే వ్యక్తీకరిస్తామని అన్నారు. గంగాధర్ మాట్లాడుతూ భాస్కర చంద్రారెడ్డి లాంటి మిత్రుడు లభించడం తన జీవితంలో అదృష్టంగా భావిస్తాను అని అన్నారు. పుట్టిన రోజు పెళ్లి రోజు ఏదైనా మొక్కలు నాటడం పెంచడం అలవాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ మేనేజర్ పిబిఎస్, జె చక్రవర్తి, అగ్రికల్చర్ సూపర్వైజర్ పి బ్రహ్మానందరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయసమావేశం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ పిఆర్ బాలుర హైస్కూల్‌లో 1996-97లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని, ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ అడిషనల్ డైరక్టర్ పి శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు భారతి పూర్వ అధ్యాపకులు కాంతారావు మల్లేశ్వరరావు సూర్య కాంతం పి రమేష్, జి నాగమణి, పి వేణు గోపాలరావు, ఎస్‌కెవి ప్రేమ, జ్యోతి, షకీలా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. తమ లాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా 'కోనసీమ' : ఎస్పీ

విశాలాంధ్ర - అమలాపురం : కోనసీమ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుటకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని ఎస్పీ మోకా సత్తిబాబు పిలుపునిచ్చారు. శ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ద్వారా పోలీసు ఉద్యోగాలు సాధించిన 14 మందికి అభినందన సభను అమలాపురంలోని ఒక ప్రైవేట్ హోటల్ ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ అభినందన కార్యక్రమానికి ముఖ్య తిథులుగా విజయవాడ సూపరింటెంట్ అఫ్ పోలీస్ మోకా సత్తిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కులం, మతం చూడకుండానే పేద ప్రజలకు సహాయపడడమే మా లక్ష్యమని, మాకు మార్గదర్శి, ప్రపంచ మేధావి డా బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో పేదలకు విద్యను అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. సాధన చేస్తే ఎలాంటి వారైనా ఉన్నత విద్యావంతులు కాగలరని దీనికి కులమతాలు అడ్డు కాదన్నారు. వచ్చే సంవత్సరం నుండి కార్యక్రమాలు మరింత ఎక్కువ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ విజయంలో మా టీమ్ సభ్యులు నాని, ప్రదీప్, సాయి, సిద్ధు నాగరాజు, శేఖర్ శాంతిరాజు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సత్తిబాబు, మోహన్, పటేల్ బాబు ఉద్యోగస్తులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. డిఎస్పి టిఎస్ఆర్కె ప్రసాద్ ప్రజలకు రక్షణ కవచంలాంటిది పోలీసు వ్యవస్థని దానికి పూర్తి స్థాయిలో మీ ఉద్యోగ విధిని నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి సహాయపడే సద్గుణం అలవార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ చొల్లంగి అప్పాజీ, గోసంగి బంగార్రాజు, నందిక సిద్ధార్థ కుమార్, రేవు తిరుపతి రావు, వాకపల్లి భీమారావు, పెట్టా వెంకటరావు, నేరేడుమెల్లి సత్యనారాయణ, సాధనాల నాగబాబు, దాసరి అప్పల స్వామి పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన తీడా మల్లిక (అంబాజీపేట), అంబటి భాగ్యలక్ష్మి (కిత్తన చెరువు), పోలవరపు సత్య (తుని), జనిపెల్లి శాంతిశ్రీ (చల్లపల్లి), పులిదిండి ప్రశాంత్ (నేదు నూరు), పెట్టా మురళి (అంబాజీ పేట), పాము గౌతమ్ కృష్ణ (చల్లపల్లి), ఓలేటి శివ కుమార్(కాకినాడ), కొల్లు జనార్దన్ రావు (ఓడల రేవు), అడపా చంద్రశేఖర్ (వీరవల్లి పాలెం), జల్లి నాగ మణి (తాండవపల్లి), పెయ్యల వెంకట కృష్ణారెడ్డి జొన్నాడ, ప్రశాంత్ కుమార్, సబ్బతి ప్రతాప్ పాల్గొన్నారు.

రైతులను అన్ని విధాల ఆదుకుంటాం : ఎమ్మెల్యే పంతం

విశాలాంధ్ర - కరప : రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. మండలం పెనుగుదురు గ్రామంలో సొసైటీ ప్రెసిడెంట్ ప్రమాణస్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే నానాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కూటమి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే మరో మారు అధికారాన్ని ఇవ్వాలని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడం జరిగిందని వ్యవస్థలను సరిదిద్దుతున్నామని నానాజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి డిసిసి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ మంత్రివర్యులు చిక్కాల రామచంద్రరావు, బిజెపి జిల్లా కన్వీనర్ రంపాల రాంబాబు, నూరుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకె శ్రీనివాస్ బాబా పాల్గొన్నారు. సొసైటీ అధ్యక్షులుగా రెడ్డిపల్లి నారాయణ రావు, డైరెక్టర్లుగా, సింగంపల్లి నాగేశ్వరరావు, గుత్తుల రామకృష్ణలతో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. రెడ్డిపల్లి నారాయణరావు మాట్లాడుతూ సొసైటీని అభివృద్ధి చేసేం దుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. డిసిసి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ సొసైటీ లలో ఉన్న అవినీతిని నిర్మూలించే రైతులకు మేలుచేసే విధంగా సకాలంలో రుణాలు అందిస్తామని పేర్కొన్నారు. చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ పేదలకు సేవ చేసే నాయకులు ఎప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోతారని రామచంద్ర రావు పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం పీఎం కిసాన్‌తో కలిపి 20 వేల రూపాయలను పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి సత్య నారాయణమూర్తి, బందారు మురళి, గంటా శ్రీని వాసరావు, రెడ్డిపల్లి భాస్కర్, పీజీ సత్యనారాయణ, సైనవరపు భవాని శంకర్, దూడల నాయుడు, కోటగిరి మహేంద్ర బాబు, కొండబాబు, గంగా ధర్, వ్యవసాయ అధికారిని సత్య, మెండు గోవిం దు, పులుపకూర మహేష్, గుబ్బపల్లి శ్రీనివాసరావు, యాసలపు దుర్గా ప్రసాద్ర జయేంద్రబాబు, మద్దూరు స్వామి, నాయకులు పాల్గొన్నారు.

ఇంటికి స్మార్ట్ మీటర్ బిగించడాన్ని వ్యతిరేకించండి

- విద్యుత్ భారాలు తగ్గించాలి
- సీపీఎం డిమాండ్

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : సీపీఎం కాకినాడ రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో రమణయ్యపేట మార్కెట్ వద్ద ఇంటికి అదానీ స్మార్ట్ కరెంట్ మీటర్ బిగించడాని వ్యతిరేకించాలని కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తిరుమల శెట్టి నాగేశ్వరరావు, వలస పాకల ఏరియా కార్యదర్శి తొట్టిపూడి రాజా సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై అనేక భారాలు మోపుతూ వచ్చిందన్నారు. ఇంటికి అదాని స్మార్ట్ కరెంట్ మీటర్ బిగించడానికి వ్యతిరేకించాలని సీపీఎం పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. స్మార్ట్ కరెంట్ మీటర్ వల్ల మూడు రెట్లు కరెంటు బిల్లు పెరుగుతుంది అన్నారు. గత వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంట్ చార్జీలు పెంచి 32 వేల కోట్లు భారం ప్రజలపై వేసింది అన్నారు. మేము అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి నేడు కూటమి ప్రభుత్వం రెట్టింపు చార్జీలు వసూలు చేస్తుందని విమర్శించారు. స్మార్ట్ కరెంట్ మీటర్ బిగించడం ఆపకపోతే 2000లో జరిగినట్టు మరో విద్యుత్తు పోరాటానికి ప్రజలంతా సిద్ధం కావాలన్నారు. ఆగస్టు 5వ తేదీన రమణయ్యపేట డి4 సబ్‌స్టేషన్ వద్ద జరుగుతున్న నిరసనలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు చిట్టూరి విజయ్ కుమార్, వాసం శెట్టి సూర్యం, కార్యకర్తలు నాగేంద్ర, రామకృష్ణ, శ్రీను, రాంబాబు, సురేంద్ర, ధనుష్, నూకరాజు, శ్రీను, చంద్రశేఖర్, అప్పల రాజు, రాజు పాల్గొన్నారు.

బీసీ కమ్యూనిటీ భవనానికి రూ.10 లక్షలు మంజూరు

విశాలాంధ్ర - కరప : కరప మండలం పెనుగుదురు గ్రామంలో మధ్యలో నిలిచిపోయిన బీసీ కమ్యూనిటీ భవనానికి రూ.10 లక్షల పంచాయతీ నిధులను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మంజూరు చేసి, పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బందారు మురళి, గంట నాని బాబు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తోటి వారికి సహాయపడటంలోనే తృప్తి

విశాలాంధ్ర - కాకినాడ : తోటి వారికి సహాయపడటంలో తృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయపడాలని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పెద్దిరెడ్డి వారి వీధిలో సలోమి నిరుపేద కుటుంబానికి బియ్యము నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ రెయిన్‌బో ఆధ్వర్యంలో అలయన్స్ గవర్నర్ ఏరియా రిప్రెజెంటేటివ్ లక్ష్మీ నాగేంద్ర అధ్యక్షతన జరిగింది. చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పి ఫోర్ కార్యక్రమాన్ని కూడా ముందుకు తీసుకెళుతూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావటానికి ప్రయత్నించాలని డాక్టర్ చప్పిడి కోరారు. కార్యక్రమంలో మణి కార్యదర్శి రేవతి శేఖర్, ప్రమీల పాల్గొన్నారు.

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెరపైకి ప్రముఖ వ్యాపారవేత్త తోట

విశాలాంధ్ర - యానాం : రానున్న అసెంబ్లీ ఎన్నికలలో యానాం నియోజకవర్గం నుండి తాను ఎన్నికలలో పోటీ చేయనున్నానని ప్రముఖ వ్యాపారవేత్త తోటరాజు ప్రకటించారు. ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబం ధించి వివరాలను వెల్లడించారు. ప్రజలకు సేవ చేయా లనే ఆలోచనతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నానని అన్నారు. తాను తీసుకున్న నిర్ణయానికి ప్రజలందరూ సహకరించి ఆశీర్వ దించాలని కోరారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈనెల 8వ తేదీన యానాం గాజుల గార్డెన్స్‌లో తోటరాజు ఫాలోవర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సమావేశంలో కార్యచరణను తెలియజేస్తానని అన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు మంత్రి సుభాష్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - అమలాపురం : ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయి నిలువ నీడలేక ఇబ్బంది పడుతున్న రెండు కుటుంబాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ అండగా ఉండి ఆపన్నహస్తం అందించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అబ్బిరెడ్డి వారి వీధి శివారులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు ఇల్లు పూర్తిగా కాలిపోయి రెండు కుటుంబాలు గూడు లేక ఇబ్బంది పడుతున్నారు. ఆదివారం అమలాపురంలో పర్యటించిన మంత్రి సుభాష్కు స్థానిక నాయకులు ఇరు కుటుంబాలు ఎదుర్కొంటున్న దయనీయస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి సుభాష్ తక్షణసాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 15 వేలు చొప్పున మొత్తం రూ. 30 వేలు చెక్కు రూపంలో ఆర్థిక సహాయం చేశారు. ప్రభుత్వ పరంగా కూడా ఇరు కుటుంబాలను ఆదుకుంటామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. మంత్రి వెంట పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

విజిలెన్స్ కమిటీ సభ్యులు సుధీర్‌కు సన్మానం

విశాలాంధ్ర - కాట్రేని కోన : డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ, ఎస్టీ కమీషన్ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ డైరెక్టర్ గా వెంట్రు సుధీర్ నియమి తులైన సందర్భంగా ఆది వారం చెయ్యేరు అగ్రహారం కంద్రిగ చెరువు గ్రామంలో రేమా బ్లెస్సింగ్ చర్చ్ దైవజనులు ఆబ్నెజ్ ఆధ్వర్యంలో చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్ వెంట్రు సుధీర్ కు దుశ్శాలువ కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముమ్మి డివరం నియోజకవర్గ సోషల్ మీడియా అధికార ప్రతినిధి కాశి జ్యోతిబాబు, దొంతికుర్రు టీడీపీ నాయకులు, సీనియర్ న్యాయవాది మోర్త గాంధీబాబు, గెద్దనపల్లి వార్డు సభ్యులు సంసాని గంగాధర్, చెయ్యేరు వార్డు సభ్యులు పందు శ్రీను, స్థానిక సంఘపెద్దలు శ్రీను, స్థానిక చర్చ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసు కానిస్టేబుల్‌గా మాధవ్ ఎంపిక

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని వద్దిపర్రు గ్రామానికి చెందిన ఇసుక పట్ల మాధవ్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఎంపిక సాధించిన మాధవ్ విజయంతో గ్రామ యువతలో ఉత్సాహం నెలకొంది. డిగ్రీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన మాధవ్, 2019 నుంచి ఉద్యోగాల కోసం అనేక పరీక్షలు రాస్తూ చివరకు పోలీస్ శాఖలో ఉద్యోగం పొందడమే లక్ష్యంగా కృషి చేసి విజయం సాధించాడు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తపనతో ఎన్నో మార్లు వెనుకడుగు వేయక పట్టు చూపిన మాధవ్‌ను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకెళ్లాలని ఆయన స్నేహితులు పేర్కొన్నారు. స్నేహితుల దినోత్సవం రోజున మాధవ్‌ను ప్రత్యేకంగా అభినందించిన యువకులు, గ్రామానికి గర్వకారణంగా నిలిచాడని అభిప్రాయపడ్డారు.

జగన్మోహిని కేశవ స్వామికి విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో ర్యాలీ గ్రామంలోని వెలిసిన పురాతన మైన దేవాలయాల్లో విశిష్ట కలిగిన ఆలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం. ఆలయంలో ఈ ముందు పురుషుని రూపం వెనుక స్త్రీ రూపంలో భక్తులకు స్వామి వారు దర్శనం ఇస్తారు. ఆకివీడు వాస్తవ్యులు సమయమంతుల నాగవెంకట శ్రీనివాస్ వారు రూ. 25,116/-లు, సమయ మంతుల రాజ మేధా శౌరి వారు రూ. 10,116/-లు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారికి విరాళం అందించారు. కార్యనిర్వహణ అధికారి భాగవతుల వెంకట రమణమూర్తి, శ్రీనివాస్, దత్తు స్వామివారి చిత్రపటం, శేష వస్త్రాలతో సత్కరించారు.

ప్రాణం విలువైనది ... నిబద్ధతతో డ్రైవింగ్ అవశ్యం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ఆంధ్రా ఆటోవాలా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆటో సదస్సు అమలాపురం నల్ల వంతెన దిగువన కల అంబేద్కర్ కమిటీ హాల్లో జిల్లా అధ్యక్షుడు వాశంశెట్టి సత్తిరాజు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కార్మిక శాఖ, , బాయిలర్స్, వైద్య బీమా శాఖ మాత్యులు గౌరవ వాసంశెట్టి సుభాష్ హాజరైయ్యారు. ఈ సమావేశానికి ఆంధ్రా ఆటో వాలా వ్యవస్థాపక అధ్యక్షులు, మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు కెవెస్ బాబు, జిల్లా జనరల్ సెక్రటరీ ఊటాల వెంకటేష్, కోశాధికారి మోకా శ్రీను, అమలాపురం డివిజన్ అధ్యక్షులు బొలిశెట్టి శంకర్, సెక్రటరీ బొక్క నాని, రామచంద్రపురం డివిజన్ అధ్యక్షుడు పెనుముచ్చి బాబు సుకుమార్, ఆకుమర్తి సూర్యారావు, కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు ముద్రగడ శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరావు, గన్నవరం అధ్యక్షుడు పిల్లి శ్రీనివాసరావు, పొగాకు మణి, పితాని సురేంద్ర, గంటి రత్నరాజు, తాడి రాజేష్, రాయుడు ప్రసాద్, గుత్తుల రామకృష్ణ, బొమ్మి పణీ, పరుచూరి చిన్న వేదికపై ఆశీస్సులు కాగా 600 వందల ఆటో కార్మికులు ఈ సదస్సుకు హాజరైనారు. ముఖ్యంగా ఈ సదస్సులో గౌరవ మంత్రి వర్యులు వాసంశెట్టి సుభాష్ ద్వారా ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మహిళా శక్తి పథకంపై ఒక మెమొరం డాన్ని సమర్పించారు. ఆయన మాట్లా డుతూ అన్నిటికంటే విలువైనది ప్రాణ మని రోడ్లపై డ్రైవింగ్ చేసేటప్పుడు క్రమశిక్షణ నిబద్ధత పాటించాలని, ఆటో యూని యన్ ఆఫీస్ కోసం సహాయం చేస్తానని ముఖ్యంగా ఈ డిమాండ్లపై ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సదస్సులో వందలాది ఆటో కార్మికులు పాల్గొన్నారు.

కోరంగి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు మండలం కోరంగి వద్ద 216 జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు కాకినాడ నుండి స్వగ్రామం చిన్న వలసలు వస్తుండగా కోరంగి వద్ద ద్విచక్రవాహనంతో గేదెను ఢీకొట్టిన ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మృతుడు చిన్న బోడ్డు వెంక టాయపాలెం గ్రామానికి చెందిన కొప్పాడి తాతాజీ(19)గా గుర్తింపు. సంఘ టన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ తరలించారు.

స్మార్ట్ మీటర్ల పై ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం వల్ల కలిగే అనర్ధాలపై సిపిఎం పార్టీ ఎండపల్లిలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించింది. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు అనేక నష్టాలు ఉంటాయని తెలిపారు. స్మార్ట్ మీటర్లు రీఛార్జ్ అయిపోతే తర్వాత కరెంటును పునరుద్ధరించడానికి చాలా సమయం పడుతుందని కార్పొరేట్ సంస్థను ప్రోత్స హించేందుకే స్మార్ట్ మీటర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్నాయని, దీనిని అడ్డుకునే బాధ్యత ప్రతి వినియోగదారుడు పై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి అప్పారెడ్డి, కే నాగేశ్వరరావు, కెవిబి సత్యనారాయణ, సిహెచ్ సాంబశివ కుమార్, బి గంగాధర్ రావు పాల్గొన్నారు.

సొసైటీ పట్టా భూమిలో మొక్కలు నాటిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - రాజోలు : మండలంలోని శివకోటి గ్రామంలోని సీసీఎఫ్ సొసైటి పట్టా భూమిని త్రవ్వి, మొక్కలు నాటిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఆదివారం సీసీఎఫ్ సొసైటికి చెందిన పలువురు రైతులు శివకోడు సొసైటీ భూములలో మొక్కలు నాటారని నిరసన వ్యక్తం చేశారు. పలువురు రైతులు మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాల క్రితం లంకభూములు నిరుపేదలకు గవర్నమెంట్ వారు నమూనా పట్టాలు మంజూరు చేసారు. గ్రామ సర్పంచ్ మా సొసైటీ పట్టా భూమిని దౌర్జన్యముగా త్రవ్వి, మొక్కలు నాటడం దారుణం అన్నారు. గతంలో ఇసుక ర్యాంప్ పేరుతో రోడ్డు నిర్మిస్తామని సుమారు 40 మంది రైతులకు చెందిన చెట్లు నరికివే సారని, ఇప్పుడు మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మా భూమిని తవ్వి మొక్కలు నాటారు. ఎవరి స్థలం ఎదురుగా ఉన్న వారి స్థలంలో మొక్కలు నాటుకు నేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసామని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కోన సుబ్బారావు, బల్ల రత్నం రాజు, ఉంద్రు బుల్లబ్బాయ్, కానూరి తులసి రావు, పట్టె మోజెష్, బల్ల విజయకుమార్, కల్లి గంగా రత్నం, తోడదాసి సరో జినీ, తోడదాసి మహలక్ష్మీ, బత్తుల శాంతమ్మ, నల్లి సత్యవతి పాల్గొన్నారు.

జర్నలిస్టులు సంక్షేమం, అభివృద్ధే ప్రెస్‌క్లబ్ ధ్యేయం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నయన హాస్పిటల్‌లో ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించడం జరిగిందని కాకినాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి డి మోహన్ వెల్లడించారు. తమ క్లబ్ సభ్యులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఆదివారం నయన కంటి హాస్పిటల్ ఆవరణలో డాక్టర్ రావుల శ్రీరామ్ పర్యవేక్షణలో డాక్టర్ రావుల మెహర్ తేజ్, డాక్టర్ ఆర్. రమ్య, డాక్టర్ కార్తీక్, వారి బృందంతో కలిసి జర్నలిస్టులకు మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 100మందికి పైగా జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు వివిధ రకాలు కంటి వైద్య పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు అందించారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి విహెచ్ఎస్ ద్వారా తన ఆసు పత్రిలో ఆపరేషన్ నిర్వహిస్తామని అలాగే ఎవరూ కూడా కంటి విషయంలో నిర్లక్ష్యం చేయొ ద్దని ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించు కుంటూ తగు జాగ్రత్త తీసుకుని తమ చూపులు కాపాడుకుం టూ ఇదే విషయం పదిమందికి తెలియజేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో కూడా వారికి తమ హాస్పిటల్‌లో సేవలు అందిస్తామని డాక్టర్ రావుల శ్రీరామ్ మీడియా ద్వారా తెలియజేశారు. డాక్టర్ రమ్య, మెహర్ తేజ్ మాట్లాడుతూ జర్నలిస్టు మిత్రులు వారి వారి పనివతుల్లో తమ ఆరోగ్యం పట్టించుకోవడం మర్చిపోతారని కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వారి గురించి వారు కుటుంబ సభ్యుల గురించి జాగ్రత్తలు వహించాలని తెలిపారు. జర్నలిస్టులకు క్యాంపు నిర్వహించిన డాక్టర్లను కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ తరపున అధ్య క్షుడు ఆర్ రాజేష్, కార్యదర్శి డి మోహన్ ట్రెజరర్ చైతన్య, షేక్ చిష్టి, ఆకెళ్ళ శ్రీనివాస్, గుండు శ్రీనివాస్, అంజి బాబు, యస్ శివన్నారాయణ రెడ్డి, కొమ్మిరెడ్డి శ్రీధర్, రాందాస్, హసన్, మంగ వెంక టశివ రామకృష్ణ, సతీష్, బన్నీ, సురేష్ తదితరులు క్యాంపు నిర్వహించిన డాక్టర్లను, సిబ్బందిని సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మాతరాజు, సుబ్ర మణ్యం ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : స్థానిక రూరల్ గంగనాపల్లి గ్రామంలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో 90వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదివారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ద్వారా కాకినాడ రూరల్‌లో 27 వాటర్ ట్యాంకులు మంజూరు అయ్యాయని అందులో భాగంగా నేడు 2 మంచినీరు సరఫరా వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి తాగునీరు అందేటట్లుగా అభివృద్ధి పనులు చేస్తున్నామని, కొన్ని గణాంకాలు ప్రకారం ప్రతి వ్యక్తికి సగటున 50 లీటర్ల అవసరమని, ప్రతి ఒక్కరికి తాగునీరు అందే విధంగా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, పెద్దలు పాల్గొన్నారు.

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా సానా సతీష్ బాబు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - కాకినాడ : ఈ నెల 16వ తేదీన జరగనున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 2025-2028 ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా రాజ్యసభ సభ్యులు, సానా సతీష్‌బాబు ఆదివారం మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంలో ఎన్నికల రిట ర్నింగ్ అధికారి చాంబర్లో తన నామినేషన్నను దాఖలు చేసారు. తన అభి మానులు, స్నేహితులతో కలిసి సానా సతీష్ బాబు తరలి వెళ్ళి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ కుమార్‌కు సమర్పించారు.

చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - తాళ్లపూడి : పోలీస్ చట్టాన్ని ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని తాళ్ల పూడి ఎస్సై టి.రామ కృష్ణ పేర్కొన్నారు. విజువల్ పోలీసింగ్ నిర్వహణలో భాగంగా తన సిబ్బందితో కలిసి తాళ్లపూడి మండలాన్ని ఒకే రోజు చుట్టి వచ్చారు. ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువతను పక్క దోవ పడుతున్న అం శాలపై వారికి అవగాహన కల్పించారు. మండ లంలో డ్రోన్ నిఘా కొన సాగుతుందని, అసాంఘిక కార్యకలాపాలను కట్టి పెట్టాలని హెచ్చరించారు. ముఖ్యంగా అక్రమ సారా తయారీలు పైన పేకాట, కోడి పందాలు పట్ల గట్టి నిఘా వుందని హెచ్చరించారు. గ్రామ గ్రామాన సిబ్బందితో పర్యటించి ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కేసులు నమోదు చేస్తూ, చట్టాల పట్ల అవగాహన కల్పిం చారు. ఇసుక లారీ సీజ్ కాగా టాస్క్ ఫోర్స్ దాడుల్లో ఒక ఇసుక లారీ పట్టు బడినట్లు, వారు తాళ్లపూడి పోలీస్ స్టేషన్‌కి అప్పగించారని ఎస్సై తెలి పారు. బిల్లు లేకుండా ఇసుక రవాణా జరుగుతున్నట్లు, దాడుల్లో పట్టుబడిందని తెలిపారు.

సీపీఐ జిల్లా 27వ మహాసభలను జయప్రదం చేయండి

రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : ఈనెల 19, 20వ తేదీల్లో తణుకులో జరుగనున్న సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి 27 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు పిలుపునిచ్చారు.ఆదివారం చినతాడేపల్లిలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి, ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ ఈనెల 19న తణుకులో జరిగే ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ, 20న జరిగే ప్రతినిధుల సభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తదితరులు హాజరవుతున్నారన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ కార్పొరేట్ అనుకూల విధానాలు, రాజ్యాంగ స్వయం ప్రతిపత్తి సంస్థలను నిర్వీర్యం చేస్తూ సాగిస్తున్న అప్రజాస్వామిక విధానాలపైన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు, ముఖ్యంగా పేదలకు గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న హామీ అమలు తదితర అంశాలపై చర్చించి మహాసభల్లో పోరాట కార్యాచరణ రూపొం దించడం జరుగుతుందని తెలిపారు. మహాసభలు విజయవంతానికి అందరూ సహకరించాలని కలిశెట్టి కోరారు. పాలకులవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహాసభల వేదికగా విప్లవ శంఖం పూరిస్తామని ప్రజలంతా సమాయత్తం కావాలని కలిశెట్టి వెంకట్రావు పేర్కొన్నారు. ఎస్సీ జాబితాలో తొలగించిన బుడగ జంగాలను తిరిగి ఎస్సీ జాబితాలో చేర్చాలని ఎన్నో ఉద్యమాలు నిర్వహించామని ఆయన గుర్తు చేశారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వం దృష్టిలో ఈ అంశం ఉందని వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. సిపిఐ తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ చినతాడేపల్లిలో 70 జంగాల కుటుంబాలు పార్టీలో చేరడానికి ముందుకు రావడం శుభపరిణామన్నారు. చినతాడేపల్లిలో మంగళవారం జరిగే తాడేపల్లిగూడెం రూరల్ సిపిఐ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. తొలుత జంగాల కాలనీలో స్థానికులతో పార్టీ నాయకులు సమావేశం నిర్వహించి పార్టీ ఆశయాలను, ఉద్యమాలను వివరించి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం రూరల్ కార్యదర్శి ఉల్లింగల జయకృష్ణ, ఒంటెద్దు పెద్దిరాజు,ఒంటెద్దు ముత్యాలు, టేకు ఏసు, కల్యాణ వెంకటరత్నం, కల్యాణ దుర్గారావు, చింతాలు, ఊర అయ్యప్ప పాల్గొన్నారు.

రేపు విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా

- జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక పిలుపు

విశాలాంధ్ర - ఏలూరు : ఈనెల 5వ విద్యుత్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక పిలుపు నిచ్చింది. ఆదివారం నగరంలోని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, సిపిఎం నగర కార్యదర్శి పంపన రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అదాని కోసమే స్మార్ట్ విద్యుత్ భారాలను ప్రజలపై మోపుతుందని విమర్శించారు. దీనిని ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పగుల గొట్టాలని లోకేష్ ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్లు భవిష్యత్తులో విద్యుత్ ప్రవేటీకరణకు సంకేతాలని తెలిపారు. మొండిగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలని చూస్తే ప్రజల పక్షాన నిలబడి అడ్డుకుంటామని హెచ్చరిం చారు. ప్రజలపై విద్యుత్ భారాలు స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఐక్య వేధిక ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన విద్యుత్ భవనం వద్ద జరిగే ధర్నాలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. ఈ విలేఖరుల సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, సిపిఎం నాయకులు మంచెల్ల ఇస్సాకు, గోపి పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ కింద రూ.16.11 కోట్లు జమ

- రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

విశాలాంధ్ర - రావులపాలెం : అన్నదాతలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం మండలంలో 5003 మంది రైతులకు రూ.3.50 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని రైతుల ప్రభుత్వంగా అభివర్ణించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ హయాంలో రైతుల భూమి హక్కును కాలరాసేలా తెచ్చిన భూ భక్షక చట్టాన్ని రద్దు చేసామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతు భరోసా పేరిట రూ.13,500 రైతుల ఖాతాలో జమ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రైతులను మోసం చేసి కేవలం రూ.7500 రూపాయలు మాత్రమే రైతుల ఖాతా లో జమ చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఎన్నికలు ముందు చెప్పినట్లుగా రూ. 14000 బియ్యం కిసాన్ పథకం రూ.6000 మొత్తం రూ. 20,000 కూటమి ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేయ నున్నట్లు తెలిపారు. దీనితో పాటుగా రైతుల సంక్షేమం కోసం ఇప్పటికే పవర్ టిల్లర్లు, డ్రోన్లు, వరి కోత యంత్రాలు సబ్సిడీ మీద అందజేశామని తెలిపారు. పాస్ బుక్‌లపై జగన్ ఫోటో తొలగించి రాజముద్రతో త్వరలో కొత్త పాస్ పుస్తకాలు ప్రభుత్వం అందించనుందని తెలి పారు. ఎమ్మెల్యే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 16.11 కోట్ల నమూనా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కెవి సత్యనారాయణ రెడ్డి, కరుటూరి నరసింహారావు, సత్తిబాబు గౌడ్, పాలూరి సత్యనందం, కొత్తపల్లి వెంకటలక్ష్మి, ఈదాల సత్తిబాబు, సూరపరెడ్డి సత్య మరియు కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

చట్టం లొసుగులో బెల్ట్ షాపుల హవా

■ ఒక పక్క నాటు సారా మరో పక్క బెల్ట్ షాపులు ■ రాజకీయ నాయకుల అండదండలతో నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం: చట్టంలో లొసుగులతో మండల వ్యాప్తంగా బెల్టు షాపులు హవా. మండలంలో 21 గ్రామ పంచాయతీల పరిధిలో గల 23 గ్రామాలను మద్యం దుకాణాల దారులు లాటరీల రూపంలో పంచుకొని యద్దేచగా వ్యాపారం సాగిస్తున్నారని వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మరో పక్క నాటుసారా సైతం ఏరులై పారుతున్న నాటు సారాపై తూతూమంత్రపు దాడులతో చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పచ్చని పల్లెలో నాటు సారా వ్యాపారులకు కాసులు కురిపిస్తున్న ఆడపడుచుల ఇళ్ళు మాత్రం గుల్ల చేస్తుంది అంటూ మహిళలు వాపోతున్నారు. నామ మాత్రపు దాడులు జరుపుతూ రికార్డులకు కొరకు మాత్రమే కేసులు నమోదు చేస్తూ మరోపక్క రాజకీయ నాయకులు ఒత్తిళ్లకు తల్లొగ్గు తున్నారు. ఇది ఇలాగ ఉంటే మండల వ్యాప్తంగా అధికారిక మూడు మద్యం షాపులు ఉండగా అనధికారిక బెల్ట్ షాపులు మాత్రం గ్రామానికి రెండు అంతకంటే ఎక్కువే ఉన్నాయి. ప్రభుత్వ నూతన మద్యం పాలసీలో ఉన్న లొసుగులను మద్యం

వ్యాపారులు కాసులుగా మార్చుకుంటున్నారు. మద్యం దుకాణాలు వద్ద ప్రైవేటు గదులను ఏర్పాటు చేసి బార్లను తలపించే విధంగా పగలు రాత్రి తేడా లేకుండా మద్యం వ్యాపారం సాగిస్తుండడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనికి రాజకీయ నాయకులు అండదండలు ఉండడం వల్లే ప్రభుత్వం ఆదేశించిన మద్యం పాలసీ తూట్లు పొడుస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ బెల్ట్ షాపులు, ప్రైవేట్ రూములు, నాటు సారా వంటివి సమూలంగా నివారించే విధంగా సంబంధిత శాఖ అధికారులు పటిష్టమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు